

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,15 ఆగస్టు 2025

8 పేజీలు


## నేడు జరిగే స్వాతంత్ర దినోత్సవ

# ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భారీవర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ముఖ్య అతిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అధికారులు,ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలకు విచ్చేసే ప్రతీఒక్కరూ కూర్చునేం దుకు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని, సాంస్కృతి ప్రదర్శనలు, ప్రగతి శకటాల ప్రదర్శన,వివిధ శాఖలు ఏర్పాటుచేసేస్టాల్స్ నిర్వహణలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డిఎస్పీ శ్రావణ్ కుమార్, ఏ.ఆర్.డిఎస్పీ చంద్రశేఖర్, ఆర్.ఐ పవన్‌కుమార్, ఏలూరు తహసీల్దార్ గాయత్రి ,ప్రభృతులు పాల్గొన్నారు.

## జాతిపిత విగ్రహం వద్ద చేపట్టిన పనులు

# ప్రారంభించిన జిల్లా కలెక్టర్,శాసనసభ్యులు



**భీమవరం,మేజర్‌న్యూస్:** భీమవరం బాంబే స్వీట్స్ కూడలిలోని గాంధీజీ విగ్రహం వద్ద దాత బాంబే స్వీట్స్ యాజమాన్యం దాత పొత్తురి బాపిరాజు సొంత ఖర్చులతో చేపట్టి పూర్తిచేసిన అభివృద్ధిలాన్, మొక్కలు ఏర్పాటు, వాటర్ ఫౌంటెన్, పెయింటింగ్, బ్యాక్ డ్రాప్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసన సభ్యులు, పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు సంయుక్తంగా ప్రారంభించారు. తొలుత గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం అభివృద్ధిలో భాగంగా పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా నేడు గాంధీజీ విగ్రహం వద్ద పూర్తి చేసుకున్న అభివృద్ధి పనులను స్థానికశాసనసభ్యులతో కలిపి ప్రారంభించు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భీమవరం అభివృద్ధికి దాతలు సహకారం మరువలేనిదన్నారు. స్థానిక శాసనసభ్యులు పిఎఎస్‌సి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌సహకారంతో భీమవరంలో సుందరీకరణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పనులను పూర్తి చేసి భీమవరం పట్టణాన్ని ఆకర్షణీయంగా తయారు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాంబే స్వీట్స్ యజమాని పొత్తూరి బాపిరాజు,మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి,అసిస్టెంట్‌కమిషనర్ ఏ.రాంబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు,ఎం సి వైస్ చైర్మన్ బండి రమేష్, సూర్యమిత్ర ఎగ్జామ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి యర్రంకి సూర్యారావు, స్థానిక నాయకులు చంద్రశేఖర్, కేత శ్రీను,పాల్గొన్నారు.

## 208 పెన్షన్లు ఇచ్చారు -

# 138 తొలగించారు

- వ్యూహాత్మకంగా వికలాంగుల పెన్షన్లు తొలగింపు
- గతంలో డాక్టర్ల టీం ఇచ్చిన పర్సంటేజీ తగ్గించిన సింగల్ డాక్టర్
- ఆందోళనలో దివ్యాంగులు



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:** దివ్యాంగుల పెన్షన్లు నకిలీ వ్యక్తులు తీసుకుంటున్నారనే కారణంతో గత నాలుగు నెలలుగా సదరం సర్టిఫికెట్లు రీ వెరిఫికేషన్ చేస్తున్నారు. గతంలో డాక్టర్ల టీం వైద్య పరీక్షలు నిర్వహించి పర్సంటేజ్‌తో సదరం సర్టిఫికెట్లు అందించారు. 40 శాతం దాటిన వారికి ప్రభుత్వం నుండి పెన్షన్, ఇతర సౌకర్యాలు లభిస్తాయి. డాక్టర్ల టీం 70 శాతం వికలాంగత్వం ఉంది అని నిర్ధారించి ఇచ్చిన సర్టిఫికెట్లను, గత నాలుగు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రి వెరిఫికేషన్ చేస్తున్న డాక్టర్ 40 శాతంలోపు ఉన్నట్లు నిర్ధారించారు. ఎక్కువమందికి ఇలా చేయడం ద్వారా పెన్షన్లు తొలగించేందుకు అవకాశం ఏర్పడింది. 20 ఏళ్ల క్రితం ప్రమాదం జరిగి కాలు లేక చెయ్యి విరిగిన వారికి కూడా రి వెరిఫికేషన్‌లో ఎక్సరే తీయించారు. సాధారణంగా శరీరంలో ఏ అవయవాలు విరిగినప్పటికీ కొంతకాలానికి అతుక్కుపోతాయి. కానీ అప్పటి సాధారణ స్థితి, శక్తి ఆ అవయవాలకు ఉండదు. ఇది అందరికీ తెలిసిన సత్యమే. రి వెరిఫికేషన్ అంటూ వికలాంగత్వం ఉన్న వారి పెన్షన్లు కూడా తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ పొందుతూ భర్త మరణించిన వారి భార్యలకు గత నెలలో

- తరువాయి 2లో..

## దెందులూరు హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణకు

# ఉత్తమ సేవా పతకం



**దెందులూరు,మేజర్‌న్యూస్:** దెందులూరు హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎన్‌విఆర్ సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపోలీసు సేవాపతకంకు ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా సేవా పతకం ఇచ్చేవారి జాబితాను గురువారం రాష్ట్ర పోలీసు శాఖ విడుదల చేసింది.

ఈ లిస్టులో సత్యనారాయణ ఉన్నారు. సేవా పతకంకు ఆయన ఎంపిక కావడం ఎస్ఐ శివాజీ,స్టేషన్ సిబ్బంది ఆయన అభినందించారు. తను సేవపథకానికి ఎంపిక కావడంతో సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.

# అంతర్ జిల్లాల హుండీల దొంగ అరెస్ట్



**నూజివీడు,మేజర్‌న్యూస్:** వివిధ ప్రాంతాల్లోని దేవాలయాలలో హుండీలను చోరీ చేసే వ్యక్తిని అరెస్టు చేసినట్లు నూజివీడు డిఎస్పి కెవివిఎన్వి ప్రసాద్ తెలిపారు. నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిఎస్పి కే వివిఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ పటార్ సలార్‌ఖాన్ అలియాస్ భాషా అనే వ్యక్తి దేవాలయాలు, ప్రార్ధన మందిరాలలో హుండీలను దొంగతనం చేస్తున్న అంతర జిల్లా దొంగఅరెస్ట్ రాత్రి సమయాలలో తాళాలేసినటువంటిదేవాలయాలు, ప్రార్ధన మందిరాలలో తాళాలు పగలగొట్టి లోపల ఉన్నటువంటి హుండీలను పగలకొట్టి వాటిలో ఉన్న నగదును దొంగతనం చేసిన ముద్దాయిని గురువారం చాట్రాయి పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఏలూరుకు చెందిన అంతర జిల్లా దొంగ పటార్ సలార్ ఖాన్ నిందితుడు వివిధ జిల్లాల లో దొంగ తనాలు చేసినట్లు, అతనిపై పలుచోట్ల కేసులు నమోదైనట్లు డీఎస్పీ వివరించారు. ఈ కేసులో ముద్దాయిని అరెస్ట్ చేయుటలో ప్రతిభ కనపరిచిన నూజివీడు రూరల్ సీఐ కె.రామకృష్ణ,చాట్రాయి ఎస్సైడి.రామక్రిష్ణ, కానిస్టేబుల్ ఎం.విజయభాస్కర్,జి. శ్రినువస రావు, బాలాజీ, శ్రీనివాసు లను నూజివీడు డీఎస్పీ అభినందించారు.

# నేడు పోలీసు పెరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాక ఆవిష్కరణ చేయనున్న మంత్రి కొలుసు పార్ధసారధి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు సందర్భంగా ఏలూరు పోలీస్ పెరేడ్ మైదానంలో ఈ నెల 15 శుక్రవారం నిర్వహించే స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 8.45 గంటలకు రాష్ట్ర మంత్రి పోలీస్ పెరేడ్ మైదానంకు చేరుకుని,ఉ.9 గంటలకు మంత్రి జాతీయ పతాక ఆవిష్కరణ చేస్తారు. అనంతరం ఉ.9.05 గంటలకు ముఖ్య అతిధి వారు పోలీస్ గౌరవవందన స్వీకరిస్తారు. అనంతరం ఉ.9.15 గంటలకు ముఖ్య అతిధివారి సందేశం, ఉ.9.30 పోలీస్ కవాతు, ఉ.10.గంటలకు వివిధ శాఖల ప్రగతి శకటాల ప్రదర్శన, ఉ.10.20 గంటలకు విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉ.10.55కు ప్రశంసాపత్రాల ప్రదానం, ఉ.11.15 గంటలకు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన,అనంతరం జాతీయ గీతాలాపన కార్యక్రమాలు ఉంటాయి.

# సీనియర్ న్యాయవాది కప్పల సుబ్బయ్య పాల్ మృతి



**నరసాపురం, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కప్పల సుబ్బయ్య పాల్ (78) గురు వారం తన నివాసంలో మృతి చెందారు.సుబ్బయ్య పాల్ నరసాపురం బార్ అసోసియేషన్ సభ్యులుగా నరసాపురం కోర్టులో చాలా సంవత్సరాలు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసారు.కొంతకాలం పాటు ఆయన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కూడా సేవలు అందించారు. సుబ్బయ్య పాల్ కు భార్య, కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల నరసాపురం న్యాయవాదుల సంఘం తీవ్ర సంతాపాన్ని తెలియచేసింది. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బూసి విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి విన్నా ప్రకాష్, మాజీ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, నల్లమిల్లి జోసెఫ్, న్యాయవాదులు చదలవాడ జ్ఞాన ప్రకాష్, ఇంజేటి జాన్ కెన్నెడీ,పూరిళ్ళ శ్రీనివాస్,నారిన శ్రీనివాసరావు, ఉల్లంపర్తి సత్యనారాయణ, నక్కా ఆనంద్ బాబు, పులపర్తి హర్షవర్ధన్, సి. హెచ్.వెంకటేశ్వర రావు తదితరులు ఆయన పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుబ్బయ్య పాల్ మృతి పట్ల సీనియర్ న్యాయవాదులు కానూరి స్వామి నాయుడు, పోలిశెట్టి రఘురాం, పోలిశెట్టి నారాయణ స్వామి (బాబ్జీ), కామన బాల సత్యనారాయణ, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పోలిశెట్టి సూరిబాబు,జిళ్ళెళ్ళ సైమన్ విజయ్ కుమార్, దేవ రంజిత్ కుమార్, తంగెళ్ళ వెంకటేశ్వర రావు, అందే రాజా తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# కన్నాపురం అటవీ క్షేత్ర అధికారిగా ఎస్.కె వల్లి

**కొయ్యలగూడెం, రూరల్ మేజర్‌న్యూస్ :** కన్నాపురం రేంజ్‌కు అధికారిగా వ్యవహరిస్తున్న దుర్గ కుమార్ బాబు నుండి,పోలవరంలో రెగ్యులర్‌గా చేస్తూ కన్నాపురం ఇన్చార్జిగా బాధ్యతలను స్వీకరించిన ఎస్.కె వల్లి నికార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ అటవీ సంపదను దోచుకునే వ్యక్తులు ఎంతటి వారైనా సహించేది లేదని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. గిరిజన ప్రాంతాలలో నివసించే గిరిజనులు వారి హక్కులు , అడవుల పరిరక్షణ వాటి హక్కుల పై అవగాహన పెంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పులి రామన్నగూడెం సెక్షన్ ప్రభాకర్ (డిఆర్ఓ), కరీం ఎల్అండ్‌డి పేట (సెక్షన్ ఆఫీసర్),దినేష్ కన్నాపురం, కొయ్యలగూడెం (సెక్షన్ ఆఫీసర్) పొసరావు సిబ్బంది పాల్గొన్నారు.



## మౌంజిపాడులో టిడిపి నేతల సంబరాలు

**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం మౌంజి పాడు గ్రామంలో పులివెందుల,ఒంటిమిట్ట మండలాలలో తెలుగుదేశం జడ్పిటిసి అభ్యర్థులు ఘనవిజయం సాధించిన సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.

జగన్మోహన్ రెడ్డికి అడ్డాగా చెప్పుకొనే పులివెందుల, ఒంటిమిట్ట మండలాలకు చెందిన జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మారెడ్డి లతా రెడ్డి 6000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన సందర్భంగా మౌంజీపాడు లో తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్‌కి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జీ కి మిఠాయిలు తినిపించి స్ధానిక కూటమి నాయకులు హర్షం ప్రకటించారు. జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.

## హనుమాన్ నగర్ వంతెన వెడల్పు పెంచాలి

**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక 19వ డివిజన్ పడమటిలాకుల పక్కన గల హనుమాన్ నగర్ వంతెన చిన్నదిగా ఉండడం వలన నిత్యం రద్దీగా ఉండి ట్రాఫిక్ జామ్ అవుతుందని,దీని వెడల్పు పెంచాలని సిపిఎం నాయుకులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య విజ్ఞప్తి చేశారు. ప్రజానీకం ఎన్నో అవస్థలు పడుతున్నారు.

ప్రధానంగా ఉదయం 8 గంటల నుండి 10 గంటల మధ్యన స్కూలు , కాలేజీ పిల్లలు, ఆఫీసులకు వెళ్లే వారు, పనులకు వెళ్లే వారితోను, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు స్కూలు,కాలేజీల నుండి ఆఫీసుల నుండి, పనులకు వెళ్లి వచ్చే వారితోనూ ప్రతిరోజు చాలా రద్దీగా ఉంటుంది.ఈ వంతెన పైకి స్కూల్ బస్సుగాని, ట్రాక్టర్ గాని, లారీ గాని,టిప్పర్ గాని వచ్చిందంటే వాహనాలు వంతెనకు ఇరువైపులా విపరీతంగా నిలిచిపోతున్నాయి.కనుక హనుమానగర్ వంతెన వెడల్పు చేయాలని సోమయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల రిహార్సల్





**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను,పోలీస్ కవాతు రిహార్సల్స్ పరిశీలన చేసి సిబ్బందికి జిల్లా ఎస్పీ తగిన సూచనలు,సలహాలు ఆదేశాలు ఇచ్చారు. స్వాతంత్ర సంబరాలు నిర్వహించే పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు ప్రోటోకాల్ ప్రకారం చేపట్టాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను కేటాయించాలన్నారు. మైదానం అంతా పరిశుభ్రంగా సిద్ధం చేయాలన్నారు.ప్రజలందరూ వేడుకలను వీక్షించే విధంగా అవసరమైన అన్ని ఏర్పాట్లును సిద్ధం చేయాలనీ, మంచి నీటి సదుపాయం కల్పించాలని జిల్లా ఎస్పీ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు,ఏ.ఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్,ఆర్. ఐ పవన్ కుమార్,ఆర్.ఎస్. ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలూరు నగరపాలక సంస్థలో కంట్రోల్ రూమ్

**ఏలూరు, మేజర్‌న్యూస్:** భారీ వర్షాల దృష్ట్యా, కమిషనర్ ఆదేశాల మేరకు ఏలూరు నగరంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది.పౌరులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా 24 గంటలు సకాలంలో స్పందించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించడమైనదని తెలిపారు .

టోల్ ఫ్రీ నంబర్లు: 08812-222200, 08812-232101

రాత్రి 10.00 గంటల నుండి ఉదయం 6.00 గంటల వరకు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించేందుకు సిబ్బందిని నియమించారు.ప్రజల నుండి వచ్చే కాల్స్‌ను వెంటనే స్వీకరించి, సంబంధిత అధికారులకు సమాచారం అందజేస్తారు.సమస్య పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటారు. అన్ని ఫిర్యాదులు రికార్డ్‌లో నమోదు చేయబడతాయన్నారు. వర్షాల సమయంలో ఏ సమస్య ఉన్నా వెంటనే పై టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా పౌరులకు విజ్ఞప్తి చేశారు.

# 208 పెన్షన్లు ఇచ్చారు - 138 తొలగించారు

మొదటిపేజి తరువాయి

పెన్షన్లు మంజూరు చేశారు. మండలంలో 208 మందికి ఈ పెన్షన్ లో అందించారు. గత మూడు రోజులుగా 70-80 శాతం వికలాంగత్వం కలిగి గతంలో సదరం సర్టిఫికెట్ పొందిన వారికి మీకు 40 శాతం కంటే తక్కువ ఉన్నది మీపెన్షన్ తొలగింపబడు తుందని నోటీసులు అందిస్తున్నారు. ఇప్పటివరకు 138 మందికి ఈ నోటీసులు అందించారు. వచ్చే నెలలో వీరెవరికి పెన్షన్ రాదు. సదరం రివెరిఫికేషన్ జరుగుతూనే ఉంది. నరసాపురం పట్టణం, మండలం, మొగల్తూరు మండలాల్లో సుమారు 800 మందికి 40 శాతానికి తగ్గించి ప్రభుత్వానికి పంపినట్లు తెలిసింది. ఇదంతా వికలాంగుల పెన్షన్లు తీసేయడానికి వ్యూహాత్మకంగా ప్రభుత్వం కుట్ర చేసిందని ఆ సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. గతంలో డాక్టర్ల టీం ఇచ్చిన సదరం సర్టిఫికెట్, ఇప్పుడు సింగల్ డాక్టర్ ఇచ్చిన రీ వెరిఫికేషన్ సర్టిఫికెట్ ఏది నిజం అని వారు ప్రశ్నిస్తున్నారు. గత డాక్టర్లు ఇచ్చినది అబద్ధమైతే, ఇప్పుడు డాక్టర్ ఇస్తున్నది నిజమా అని ప్రశ్నిస్తున్నారు. ప్రతి నెల 6వేలు ఇవ్వటం ద్వారా వేరొకరిపై ఆధారపడకుండా జీవించేవారు.ఇప్పుడు ఆ పెన్షన్ రాకపోతే వీరి పరిస్థితి ఏమిటి అనే ప్రశ్న తలెత్తుతుంది.నకిలీలు ఉంటే గుర్తించాలని ప్రమాదాలలో వికలాంగత్వానికి గురైన వారికి అన్యాయం చేయటం ప్రభుత్వానికి తగదని దీనిపై పునరాలోచన చేయాలని ఆ సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**ఎటపాక, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి సూచించారు. వాగులు, వంకలు, చెరువులు పొంగే అవకాశం ఉన్నందున చేపలు పట్టడం, ఈత కోసం లేదా దాటడం వంటి పనులు చేయరాదని ఆయన సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వరదలు సంభవించే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలకు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. నదులు, కాలువలు, కల్వర్టుల వద్ద నీటికి దగ్గరగా వెళ్లకూడదని, ప్రమాదకర ప్రదేశాలను దాటేందుకు ప్రయత్నించరాదని ఆయన సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో పారిశుధ్యం కాపాడి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన తెలిపారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉండాలని, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రులలో అత్యవసర సేవలకు ఆటంకం రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా ప్రజలు కాశి వడపోసిన నీటిని తీసుకున్నట్లయితే అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని ఆయన సూచించడం జరిగింది.

# పులివెందులలో ఒకరోజు ముందుగానే స్వాతంత్ర్యం

**జగన్ అరాచక పాలనకు పులుస్టాప్**
**ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి**



**తణుకు,మేజర్ న్యూస్ :** పులివెందుల జడ్పిటిసి పీఠం తెలుగుదేశం కైవసం చేసుకోవడంతో అక్కడి ప్రజలకు ఒకరోజు ముందుగానే స్వాతంత్ర్యం వచ్చినట్లు అయ్యిందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకుంటే ఫలితం ఎలా వస్తుందో అనేది పులివెందుల జడ్పిటిసి ఎన్నిక నిరూపించిందని అన్నారు. అవినీతి, అక్రమాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పటివరకు ప్రజలను ప్రలోభ పెట్టి జడ్పిటిసి ఎన్నిక ఏకగ్రీవం చేస్తూ వస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఈ గెలుపు నిదర్శనమని అన్నారు. గత 30 సంవత్సరాలుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వారి కుటుంబ పాలనలో నలిగిపోయిన పులివెందుల ప్రజలకు ఒకరోజు ముందుగానే స్వాతంత్ర్యం వచ్చినట్లు అయిందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమానికి పులివెందుల గెలుపు నిదర్శనమని చెప్పారు. పులివెందుల ప్రజలు ఇచ్చిన తీర్పు జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు.



## పలు గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఇరగవరం, మేజర్ న్యూస్ :**ఇరగవరం మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనున్నట్లు కంతేరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ఘంటా శ్రీనివాసరావు తెలిపారు.ఉదయం 8గం. కంతేరు సొసైటీలో జెండా వందన కార్యక్రమం, అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జెండావందనం, విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు, పంచాయతీ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం, ఆంజనేయస్వామి గుడి, ఆర్.సి.ఎమ్ చర్చ్ ల వద్ద జెండావందన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## భవానీ ప్రసాద్ రాయపూడికి నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఉత్తమ ఉపాధ్యాయుడు, పాలకొల్లు జివిఎస్‌విఆర్ ఎంఎల్.ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యాయుడు, రాయపూడి భవానీప్రసాద్, ఇండపెండెన్స్ డేను పురస్కరించుకుని నేషనల్ ఎక్సెన్స్ సర్వీస్ అవార్డ్‌కు ఎన్నికయ్యారు. పారాచూట్ వరల్డ్ రికార్డ్స్ ఇండియన్ చీఫ్ దాసరి స్వప్న ఈ విషయాన్ని మెయిల్ ద్వారా ద్రువీ కరించారు. విద్యా రంగంలో, విద్యాబోధనలో, విద్యా సౌకర్యాల కల్పనలో, విద్యార్థులకు చేస్తున్న సహాయం తదితర సేవలలో భవాని ప్రసాద్ రాయపూడి అత్యుత్తమ పనితీరును కనబరుస్తూ అందరికీ ఆదర్శంగా ఉన్నందుకుగాను ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడుతూ అవార్డు రావడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో తన విద్యా సేవలను మరింత విస్తరిస్తామని అన్నారు. దాతల తనకు అందిస్తున్న సహకారం మరువరానిదని చెప్పారు.

భారీ నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, పర్మినెంట్ స్కూల్ డోనర్, లయన్స్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ పి.యన్.డి.వి. ప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త నడపన జగపతి, మానవతావాది కామిశెట్టి అయ్యప్ప నాయుడు. పట్టణ ప్రముఖులు రాయపూడి కి అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు,

## ఏపీ నిట్‌లో ఘనంగా హర్ ఘర్ తిరంగా



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంకోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దేశభక్తిని, ఐక్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగరవేయాలని సూచించారు. భారత్ మాతాకి జై, జాతీయ సమైక్యత వర్ధిల్లాలి, వందేమాతరం అంటూ విద్యార్థులు దేశ భక్తిని చాటేలా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్‌డీన్ డాక్టర్ శీనివాసన్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ రాజేశ్వర రెడ్డి, డాక్టర్ సునీల్,సాస్ అసిస్టెంట్లు సంధ్య, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో టిడిపి గెలుపు అప్రజాస్వామికం

**వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షులు సుమన్**



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో జరిగిన జిల్లా పరిషత్తు ఎన్నికల్లో టిడిపి గెలుపు అప్రజాస్వామికం అని, రాజ్యాంగ వ్యవస్థలను ఖూనీ చేసి ఓటర్లను ఇంట్లో నుండి బయటకు రానివ్వకుండా అడ్డుకుని ఓట్లు రిగ్గింగ్ చేసి తెలుగుదేశం పార్టీ గెలిచిందని వైసిపి ఐటీ విభాగం పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు బుడితి సుమన్ కుమార్ ఆరోపించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.దేశ చరిత్రలో ఏ ఎన్నికల్లోనూ లేని హింసాకాండను కేవలం పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో దేశ ప్రజలందరూ వీక్షించి ముక్కున వేలేసుకున్నారు అని అన్నారు. నలభై ఏళ్ల పైగా రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు కేవలం ఒక్క జెడ్పీటీసీ స్థానం గెలుపు కోసం వ్యవస్థలను దిగజార్చి భ్రష్టు పట్టించిడం హేయమైన చర్య అన్నారు.మహిళలను సైతం పోలింగ్ బూత్‌లలో అడుగుపెట్టనియ్యకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకి చీకటి రోజు అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి నిజంగా ప్రజాబలం ఉంటే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలన్నారు.కూటమి చేస్తున్న దుర్మార్గాలతో రాష్ట్ర ప్రజలందరూ విసుగుచెందారు, ఎప్పుడెప్పుడు కూటమిని ఇంటికి సాగానంపడానికి ఆత్రూతగా ఎదురుచూస్తున్నారని అన్నారు.గత అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో సైతం అనేక మోసపూరిత హామీలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి డమే కాక ఈవియం ట్యాంపరింగ్‌తో అడ్డదారిలో గెలిచిన విధానం ప్రజలందరికీ సాక్ష్యాధారాలతో తేటతెల్లం అవుతుందని అన్నారు.

## మానవత ఆధ్వర్యంలో బాధితుడికి సహాయం



**కొయ్యలగూడెం రూరల్, మేజర్‌న్యూస్ :**స్వచ్ఛంద సంస్థలు, మానవతా దృక్పథంతో మానవతామూర్తులు ప్రతి ఒక్కరు బాధితుడికి ఆర్థిక సహాయం అందించాలని కొయ్యలగూడెం మండలం మానవతా అధ్యక్షులు మందపాటి రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో అంకాల గూడెం గ్రామానికి చెందినటువంటి కూనపాము చిట్టి బాబు కుమారుడైన రవికి ఇటీవల వెన్నుపూసకి ఆపరేషన్ జరిగిన కారణంగా నడవలేని స్థితిలో ఉన్నటువంటి కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం మానవతా ఆధ్వర్యంలో మానవతా సభ్యులైనటువంటి అమీర్ భాష 1000 , టెలిఫోన్ శేఖర్ 500, మానవత 400, మొత్తం నగదు 5,500, బాధితుడి ఇంటివద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చంటి , కోశాధికారి రాము వైస్ ప్రెసిడెంట్ సిద్దు.మానవత సభ్యులు ముప్పనపల్లివెంకటేశ్వరరావు, బొమ్మ మోహన్రావు, నక్క బాబి ,ఏపూరి సతీష్, కొడపాక పందు, తదితరులు పాల్గొన్నారు.

## మౌంజిపాడులో టిడిపి నేతల సంబరాలు





**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం మౌంజి పాడు గ్రామంలో పులివెందుల, ఒంటిమిట్ట మండలాలలో తెలుగుదేశం జడ్పిటిసి అభ్యర్థులు ఘనవిజయం సాధించిన సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డికి అడ్డాగా చెప్పుకొనే పులివెందుల, ఒంటిమిట్ట మండలాలకు చెందిన జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మారెడ్డి లతా రెడ్డి 6000 పైచిలుకు ఓట్ల మెజారిటీ తో ఘన విజయం సాధించిన సందర్భంగా మౌంజీపాడు లో తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ కి, తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జీ కి మిఠాయిలు తినిపించి స్థానిక కూటమి నాయకులు హర్షం ప్రకటించారు. జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి

**విప్ నాయకర్**



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయటం వల్ల ఆటో డ్రైవర్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడతాయని ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని కోరుతూ గురువారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ విన్నపించుకు న్నారు. వారి సమస్యలను విని, ఆటో యూనియన్ సభ్యులతో నాయకర్ మాట్లాడుతూ, “ప్రజల కష్టాలు – క్షేమం నా బాధ్యత” అని తెలుపుతూ, ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గరికి వ్యక్తిగతంగా కలసి తెలియజేస్తా నని హామీ ఇచ్చారు. ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలబడే నాయకుడిగా, ఆటో డ్రైవర్ కుటుంబాల జీవనోపాధి కాపాడే దిశగా తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే నాయకర్ స్పందనకు ఆటో యూనియన్ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, తమ సమస్యల పరిష్కారానికి ఆయన చేసే కృషిపై నమ్మకం వ్యక్తం చేశారు.

# దేశ విభజన భయానక స్మారక దినం.....

**బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం కిరాణా వర్తక సంఘ భవనంలో గురువారం జరిగిన బిజెపి జిల్లా సమావేశం జరిగింది. దేశ విభజన సమయంలో జరిగిన దారుణ మారణ హోమం, పాకిస్తాన్ నుంచి లక్షలాదిమంది హిందువుల ఊచకోతను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ దేశ స్వాతంత్రానికి ఒకరోజు ముందు ఆగస్టు 14వ తేదీన పాకిస్తాన్‌కి మతప్రాతిపదికన విభజన చేసి లక్షలాదిమంది హిందు ధారుణ మారణ హోమానికి నాటి నాయకులు కారణమయ్యారని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆనాటి దారుణ సంఘటనలు హోమం గురించి నేటి తరంతో పాటు భావితరాలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. పూర్వాధ్యక్షులు నార్ని తాతాజీ మాట్లాడుతూ నాటి నాయకుల సంతృప్తికరణ విధాన దుష్ఫలితమే 1947 ఆగస్టు 14వ తేదీన పాకిస్తాన్లో జరిగిన హిందువుల దారుణ మారణకాండ అని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ దేశ విభజన నాటి దారుణ ఘటన గురించి గత ప్రభుత్వాలు మరుగుపరిచాయని విమర్శించారు. వాస్తవానికి ప్రజలకు తెలియకుండా వ్యవహరించార న్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐనం బాలకృష్ణ పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శివందన సమర్పణ చేశారు. పట్టణ ఉపాధ్యక్షుడు డి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం రూరల్ అధ్యక్షులు సమయమంతుల కాశి, పెంటపాడు మండల అధ్యక్షులు ఇమ్మంది శ్రీనివాస్, పడమరవిప్పర్రు సహకార సంఘం అధ్యక్షులు పసుపులేటి అమ్మిరాజు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, లచ్చిరెడ్డి సత్యనారాయణ, ఎస్వీ రంగారావు పలువురు పాల్గొన్నారు.

# ఏపీ సెర్ప్ ఆధ్వర్యంలో అడ్వాన్స్ క్రెడిట్ ప్లాన్

**టీజీ రాష్ట్ర సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ వై ఎన్ రెడ్డి**

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:**ఏపీ సెర్ప్ ఆధ్వర్యంలో అడ్వాన్స్ క్రెడిట్ ప్లాన్ ( ముందస్తు ఋణ ప్రణాళిక) భేష్ గా ఉందని టీజీ రాష్ట్ర సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ వై ఎన్ రెడ్డిఅన్నారు. మండల పరిధి అడవినెక్కలం గ్రామపంచాయతీ శాంతి వివోలో బుధవారం తెలంగాణ రాష్ట్ర సెర్ప్ టీం ఎక్స్‌ప్లోజర్ విజిట్ నిమిత్తం విచ్చేసిందని ఏపీఎం దయాల రాజశేఖర్ తెలిపారు.ఈ సమావే శానికి తెలంగాణ సెర్ప్ టీం సభ్యులు, బ్యాంకు లింకేజీ డైరెక్టర్ వై ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏసీపీఎల్, ఎస్సీపీ మరియు హెచ్ఎల్పీల అమలు ఏ విధంగా ఉందో,సంఘ సభ్యుల ఇన్వాల్వ్మెంట్ ఏ విధంగా ఉందో అనే విషయాలపై నాలుగు గ్రూపులు మీటింగ్స్‌కి హాజరై వివరాలు తెలుసుకోవడం జరిగిం దన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అడవినెక్కలం బ్రాంచ్ ని విజిట్ చేసి,బ్యాంకు మేనేజర్ భార్గవితో,ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్ తో తెలంగాణ సెర్ప్ టీం సభ్యులు ఏ విధంగా ఎంసీపీ - హెల్ప్ లు బ్యాంకు మేనేజర్ లాగిన్ లో అప్రూవల్స్, శాంక్షన్స్ ఇస్తున్నా రన్న విషయాల్ని వివరంగా బ్యాంకు వారిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఏపీడి అనిత, డిపిఎంఐబి విజయ కుమారి,బ్యాంకు లింకేజ్ డిపిఎం భూషణం,డి పి ఎం ఎల్ హెచ్ పార్థసారధి, శ్రీనిధి ఏజీఎం చెన్నకేశవులు, టెక్ట్ మేనేజర్ బాలస్వామి,ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ కిరణ్, ఆంధ్రప్రదేశ్ సెర్ప్ టీం సభ్యులు,బ్యాంకు లింకేజీ అడిషనల్ డైరెక్టర్ వై రమాదేవి,ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ మూర్తి,జేపీఈ విన్సెంట్,టీసీఎస్ శర్మ,ఏపీఎం రాజశేఖర్,సిసి దివ్య వి వో ప్రెసిడెంట్ ధనలక్ష్మి , ఎంఎస్ అధ్యక్షురాలు శాంతకుమారి,4 గ్రూపుల సభ్యులు, గ్రామ సంఘం పాలకవర్గం,మండల సమైక్య పాలకవర్గం సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



# జన సైనికులకు అండగా ఉంటా

**రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్**



**పెంటపాడు,మేజర్‌న్యూస్:**పార్టీలకు అతీతంగా జనసేన కుటుంబంలో ప్రతి ఒక్కరికి స్థానం కల్పించి గౌరవిస్తామని, జనసైనికులకు అండగా ఉంటానని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేన పార్టీలో చేరిన దాసరి శ్రీనివాస్, దాసరి కోట సత్యం, సత్యనారాయణ రెడ్డి తదితర 50 మంది అనుచరులతో పెంటపాడు వెలమపేటలో బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో మండల అధ్యక్షుడు పుల్లా బాబి అధ్యక్షతన బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు జనసేన పార్టీలో చేరిన ప్రతి ఒక్క జనసైనికునికి జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వారి తరఫున స్వాగతం పలుకుతున్నామని అన్నారు.

జనసేన కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి వారి కష్టాలలోనూ వారి సుఖాలను చేదోడువాదోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లెలు పటిష్టంగా తయారు చేసిన ఘనత జనసేన అధ్యక్షులు కు దక్కిందన్నారు. ప్రధాని మోడీ సారధ్యంలో గ్రామ స్వరాజ్యం వెలుగు చూసిందని దానికి సహకరించిన ప్రతి జన సైనికులు గర్వపడాలన్నారు. జన సైనికులు తలుచుకుంటే కానిది ఏదీ లేదని నియోజకవర్గంలో ఆకలి కేకలు వినబడితే అక్కడ జనసైనికులు ప్రత్యక్షమవుతారని,స్వచ్ఛందంగా కుటుంబాలకు సహాయం చేస్తారని అటువంటి కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.

గత ప్రభుత్వ పాలనలో వైసిపి నాయకులు గ్రామాలలో తిరిగి ఎందుకు భయపడే వారిని నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు. సైకో రాజకీయాలతో గోతులు తవ్వుకున్న వైసిపి ప్రభుత్వం అదఃపాతాళానికి వెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి మధులత, తోట రాజా మైలవరపు పెదబాబు, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి, కొనకళ్ళ హరినాథ్, చామన సురేష్, కృష్ణ ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కుంభవృష్టి



**నాలుగు గంటలు కరెంట్ కోత**

**పెనుమంట్ర, మేజర్ న్యూస్** :పెనుమంట్ర మండలంలో బుధవారం సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవృష్టి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పలు లోతట్టు ప్రదేశాలు, వీధులు వర్షపు నీటితో మునిగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి, వ్యవసాయ క్షేత్రాలు జలమయమై పంటలకు నష్టం సంభవించే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, నూతనంగా ఏర్పడిన జగనన్న కాలనీలలో ఇళ్లలో వర్షపు నీరు వచ్చి చేరింది, వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందినేడు కొద్దిపాటి వర్షానికే విద్యుత్ సరఫరా నిలిచిపోయింది, సుమారు నాలుగు గంటలు కరెంట్ సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడ్డారు.కొద్దిపాటి వర్షానికి పవర్ కట్ మాట్లాడితే బ్రేక్ డౌన్ 33 కెవి కంప్లైంట్ అంటూ అధికారుల సమాధానం రోజుల తరబడి మెయింటినెన్స్ చేసిన ప్రతి శుక్రవారం ఫ్రీ కటింగ్ పేరుతో కరెంట్ కట్ చేస్తున్నాపరిస్థితి మారడం లేదని ఆరోపిస్తున్నారు, పెనుమంట్ర మండల విద్యుత్ శాఖ నిద్ర అవస్థలోఉందని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. పలు గ్రామాల్లో విద్యుత్తు లేక త్రాగడానికి నీళ్లు లేని దుస్థితి నెలకొంది,విద్యుత్తు లేకపోతే పలు పంచాయతీ సిబ్బంది ఆ గ్రామ ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ముదినేపల్లి గ్రామాల్లో వరి పైర్లు మునక

**జలదిగ్బంధంలో ఆర్అండ్‌బి రహదారులు**



**ముదినేపల్లి, మేజర్‌న్యూస్ :** అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముదినేపల్లి మండలంలో పలు గ్రామాల్లో వరి పైర్లు ముంపు బారినపడ్డాయి. పెదపాలపర్రులో సుమారు 150 ఎకరాలు వరి ముంపున పడింది. చౌటపల్లి-పెదపాలపర్రు మురుగు కాలువ పూడికతో ఈ పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాల కారణంగా ముదినేపల్లి-గుడ్లవల్లేరు ప్రధాన రహదారి జలమయం అయ్యింది. ముదినేపల్లి అంబేద్కర్ నగర్ , కాలనీలోకి వర్షపు నీటితో నిండిఉంది. వర్షం ప్రభావంతో చిరు వ్యాపారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. కాలనీల్లో చేరిన నీటిని , ముదినేపల్లి గుడ్లవల్లేరు ఆర్ అండ్ బి రహదారిలో నీటిని తొలగించే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## కృష్ణారావు పేట సొసైటీ ఛైర్మన్‌గా కొణతాల ప్రసాద్

**ఐదవ సారి బాధ్యతలు చేపట్టిన జనసేన నేత**





**పోలవరం,మేజర్ న్యూస్:** పోలవరం మండల పరిధిలోని కృష్ణారావు పేట ప్రైమరీ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ(పిఏసిఎస్) ఛైర్మన్‌గా జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొణతాల ప్రసాద్ 5వ సారి పిఏసిఎస్ ఛైర్మన్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధి మరింతగా కృషి చేస్తానని రైతులకు అండగా ఉంటానని అన్నారు జనసేన మండల కన్వీనర్ గుణపర్తి చిన్ని కలిసి అభినందనలు తెలిపారు సొసైటీడైరెక్టర్‌గా మిరియాలచంటి ఎదిరేసి వీరవెంకట సత్యనారా యణ పదవీ బాధ్యతలు చేపట్టారు.

ట్రికార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నాయకులు, దొరబాబు,ప్రసాద్, నరసింహారావు,చిన్ని ఏవి బాబీ,శ్రీను కరిబండి నాగరాజు మాజీ సర్పంచ్ అల్లు జగన్ తదితరులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు

# 'వికసిత్ భారత్' సాకారం చేసుకోవడానికి గురువులు సూచనలు,సలహాలు కీలకం






**- పటిష్టమైన,నాణ్యత గల విద్యా వ్యవస్థను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో గురువారం వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా స్కూలింగ్ – బిల్డింగు బ్లాక్స్ అనే అంశంపై జిల్లాలోని విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన ఒక్కరోజు వర్క్ షాప్ లో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ముఖ్య అతిథిగా పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మన భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యక్తీకరించబడిన 'వికసిత్ భారత్ 2047 ' దార్శనికత, భారతదేశాన్ని 100వ స్వాతంత్ర్య దినోత్సవంతో సమానంగా 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాలలో మన భారతదేశం మొదటి స్థానంలో నిలిచే లక్ష్యంగా అన్ని రంగాలలో నిరంతర లక్ష్యాలు, నిర్దేశం, సాధన చాలా అవసరమన్నారు. మానవ వనరుల అభివృద్ధి యువత,వయోజనులు, మహిళలుపై నిర్మించబడి ఉందన్నారు. వికసిత్ భారత్‌ను సాధించడానికి ఆర్థిక వృద్ధిని,సామాజిక సమానత్వం, ప్రపంచ పోటీతత్వం, పర్యావరణ స్థిరత్వం, పారిశ్రామిక ఆధునీకరణ, సుపరిపాలన, భారతదేశం ప్రపంచ జ్ఞాన సూపర్ పవర్‌గా ఆవిర్భవించ డానికి సమగ్రమైన విధానం అవసరం అన్నారు. దీని నిర్మాణంలో అత్యంత కీలకమైనది నాణ్యమైన పాఠశాల విద్యతో పాటు చక్కని భవనాలు,పూర్తిగా మౌలిక సదుపాయాలు అవసరం అన్నారు. పాఠశాల విద్య అన్ని దశలలో నాణ్యమైన విద్య అత్యంత ప్రాముఖ్యతను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్య స్థాయి నుండే పరిపక్వత చెందుతుందని అన్నారు.అంగన్వాడీలు, పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ లేకుండా నూరు శాతం హాజరు సాధించాలని అన్నారు.

ప్రతి ఒక్క విద్యార్థి గణితంతో పాటు అన్ని భాషలపై పట్టు సాధించేలా బోధించాలన్నారు. అలాగే కమ్యూనికేషన్ స్కిల్స్ మీద దృష్టి సారించేలా చూడాలని ,ప్రతి పాఠశాలలో డిజిటల్ టెక్నాలజీ అందుబాటులో ఉందని విజువలైజేషన్ ద్వారా విద్యను అందిస్తే ఎక్కువగా గ్రహించ గలుగుతారని సూచించారు.ఆచరణీయమైన చక్కటి మీ సలహాలు,సూచనలు తెలియజెయ్యాలని నివేదిక రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. వర్క్ షాపులో జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, సర్వశిక్ష అభియాన్ ఏపిసి డా.కె.పంకజ్ కుమార్, జెడ్పి సిఇవో యం.శ్రీహరి,సోషల్ వెల్ఫేరు జెడి విశ్వమోహన్ రెడ్డి,జిల్లా ఐసిడియస్ పిడి ఏ.శారద, ఎకడమిక్ మోనిటరింగు అధికారి ఆర్.రామారావు, కెఆర్ పురం ఐటిడిఏ పివో కె.రవిప్రసన్న కుమార్, డిప్యూటీ విద్యాశాఖ అధికారులు,మండల విద్యాశాఖ అధికారులు 1అండ్2, ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేతల విజయోత్సవ ర్యాలీ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్ని ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి ధర్మరాజు అన్నారు.మండలంలోని తిమ్మాపురం గ్రామంలో పులివెందులలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో విజయోత్సవ సంబరాలు, నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు పోలిన శ్రీనివాసరావు, బొబ్బా రాము, ఏపూరి దాలయ్య, పసుమర్తి రతీష్, కొయ్యల ముడి వెంకట సరిత రామ్మోహన్ రావు, మట్టపర్తి రూపేష్ కుమార్, ఇమ్మడి రత్నాజీ, నాదెళ్ల సురేందర్, ఘంటా శ్రీనివాసరావు,పాకలపాటి శ్రీను, వాసిరెడ్డి ప్రసాద్,గువ్వల మావుళ్ళు,గరిమెళ్ళ రాంబాబు,ఆచంట సత్యనారాయణ, మద్యాన్నపు దుర్గారావు, బోట్ల సాయి, పాల్గొన్నారు.

# మానూరు పాఠశాల అభివృద్ధికి హెడ్మాస్టర్ తేరా ప్రసాద్ 3 వేల విరాళం





**ఏలూరు రూరల్, మేజర్‌న్యూస్ :** దేశ సేవకై రెండవ ప్రపంచ యుద్ధంలో (1939–45) వీరమరణం పొందిన వీర జవాన్ ఏలూరు రూరల్ మండలం మానూరు నివాసి తేర దేవ సుందరం.దేశ సేవకై వీరమరణం పొందిన వీర జవాన్ మానూరు గ్రామ నివాసి తేర దేవసుందరం మనవడే మానురు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేర ప్రసాద్. వీర జవాన్ కుమారుడు తేర ఆమోస్ వర్ధంతి సందర్భంగా తేర కుటుంబ సభ్యులు మానూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 3 వేల రూపాయలు విద్యార్థుల అభివృద్ధికి ధన సహాయము అందించారు. ప్రధానోపాధ్యాయులు తేర ప్రసాద్ పాఠశాలకు జాతీయ నాయకుల సిమెంట్ ప్రతిమలు, రిటైర్డ్ టీచర్ తేర దేవ సుందరం లైబ్రరీ బుక్స్ కొరకు 1000 రూపాయలు పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి అందించారు.

పాఠశాల ఉపాధ్యాయిని తాలాడ అరుణ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పేరం రాములు, వైస్ చైర్మన్ కడియం మణి పీటర్, తల్లిదండ్రులు తేర దేవ సుందరం (రిటైర్డ్ సోల్జర్) వారికి గొటికల యేసు పాదం (రిటైర్డ్ సోల్జర్) నివాళులు అర్పించారు.

# పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నాగరాణి





**అత్తిలి, మేజర్ న్యూస్ :** గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అత్తిలి మండలం తిరుపతిపురం, వరిగేడు ప్రాంతాల్లో నీట మునిగిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షం లేనందున నీరు తొలగితే పంటకు ఏ విధమైన ఇబ్బంది ఉండదు అని తెలిపారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా సగటు వర్షపాతం 90 మిల్లీమీటర్ల కాగా బుధవారం ఒక్క రోజునే 1799.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని, దీని కారణంగా లోతట్టు ప్రాంతాల్లోనీ సుమారు 400 నుండి 500 ఎకరాల వరకు పంట పొలాలు నీటి ముంపుకు గురయ్యాయి అన్నారు.

ప్రస్తుతం వర్షం ఆగినందున నీరు తొలగిపోతే పంట దెబ్బ తిన్నదిలేనిది వ్యవసాయ అధికారులు పరిశీలించి నష్టం వివరాలను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పంట పొలాలు పరిశీలన సందర్భంలో అత్తిలి తహసిల్దార్ దశిక వంశీ, స్థానిక ఎంపీపీ పోలిశెట్టి చందు, స్థానిక రైతులు, రెవిన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ఇరగవరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఉచిత ఆర్టీసీ బస్సు పథకం వలన నష్టపోతున్న ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటి యు నాయకులు కామన మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆగస్టు 15నుంచి ప్రవేశపెటె ఫ్రీ బస్సు పథకానికి నిరసనగా ఆటో కార్మికులు గురువారం ఆటోలను బంద్ చేసి నిరసన తెలియజేసారు ఈసందర్భంగా సిఐటియు నాయకులు కామన మునిస్వామి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఆటో రంగంపైఆధారపడి 12 లక్షల మంది జీవిస్తున్నారని ఫ్రీ బస్సు పథకం వలన ఆటో కార్మికులు నష్టపోతారని అన్నారు .ఆటో కార్మికులు చదువుకున్న వాళ్ళు, చదువు లేని వారు స్వయం ఉపాధి ఉపాధి పొందుతున్నారని అన్నారు ఆటోలను అధిక వడ్డి ప్రైవేటు రుణాలు చేసి ఆటోలు కొనుగోలు చేసారని వాటిని చెల్లిస్తూ ఆటోలను నడుపుకొను చున్నారని తెలిపారు. జీవో నెంబర్ 21 రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి లైసెన్స్ పేజీలు పెంచిందని తెలిపారు ఇప్పటికే పెట్రోలు ఆటో స్పేర్ పార్ట్స్ ధరలు, ఇన్సూరెన్స్ టాక్సు పెరుగుట వలన అధిక భారం ఆటో డ్రైవర్లపై పడిందని తెలిపారు.ఆటో రంగం లోని కార్మికులు నష్టపోతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకో కుండా ఆర్థిక భారాన్ని వేస్తుందని అన్నారు .మంత్రి లోకేష్ ఎన్నికల ముందు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చేసిన వాగ్దానం అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికుల నాయకులు పంది నాగరాజు ,కాసగాని సత్యనారాయణ దిస్తో కనకయ్య, పంది శ్రీను రేలంగి మెంటయ్య గాలింపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రులలో సేవా తత్పరతతో కూడిన వైద్యం అందించాలి





**– ప్రభుత్వ వైద్యులు,సిబ్బందికి జిల్లా కలెక్టర్ హితవు**

**తణుకు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తణుకు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని గురువారం ఆకస్మికంగా సందర్శించారు. హాస్పటల్ ప్రాంగణమంతా కలియతిరిగి అనువణువునా పరిశీలించారు. గత రెండు సమావేశాలలో హాస్పటల్ అభివృద్ధిపై సూచించిన పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయి అని తెలుసుకొని డ్రైనేజీ పనులను, టాయిలెట్ల నిర్మాణాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని బయో కెమిస్ట్ ల్యాబ్, ప్రసూతి వార్డు, అత్యవసర చికిత్స విభాగం, స్త్రీల శస్త్రచికిత్స వార్డు, హై డిఫెన్స్ వార్డు, పెడియాట్రిక్స్ వార్డు, ఆప్తలమిన్ వార్డు, పురుషుల శస్త్రచికిత్స వార్డు, రక్తదాన శిబిరం, వయోవృద్ధుల చికిత్స వార్డు, తదితర విభాగాలు అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి రోగులతో,డాక్టర్లతో మాట్లాడి పలు విషయాలపై ఆసుపత్రి సూపర్నెంటుకు ఆదేశాలను జారీ చేయడం జరిగింది. ఆసుపత్రి సందర్శన సమయంలో రోగులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడం చూసి స్వయంగా పరిశీలించారు.ఏ విధమైన ఆహారాన్ని అందిస్తున్నారు, రోజు ఇలానే అందిస్తారా అని ప్రశ్నించారు.భోజనంలో అన్నం, పప్పు, కూర, సాంబారు, పెరుగు, గ్రుడ్డు, అరటి పండు రోజు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పురుషుల అత్యవసర విభాగాన్ని పరిశీలిస్తున్న సందర్భంలో చాతి నొప్పితో ఆసుపత్రిలో చేరిన తాడేపల్లి నివాసికి అందిస్తున్న వైద్య చికిత్సపై ఆరా తీసి కొంత సమయం దగ్గర ఉండి పరిశీలించారు. ఈ సందర్భంలో వారి భార్యతో మాట్లాడి ఆమెకు ధైర్యం చెప్పారు. హాస్పటల్ సందర్శన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాస్పటల్ పరిసరాలను మరింత పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, గ్రీనరీని అభివృద్ధి చేయాలని ఆదేశించారు. హాస్పటల్ లోని ప్రసూతి వార్డులు, పిల్లల వార్డులు, వార్డుల వెలుపల అందమైన చిత్రాలను వేయిస్తే ఆహ్లాదకరంగా ఉంటుందని సూచించారు.తణుకు ఆసుపత్రిలో గత కొద్ది నెలలుగా మౌలిక వసతులు అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నామని, ఇందుకు అనుగుణంగా మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు.ఈ సందర్భంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.సాయికిరణ్ ,ఆర్ఎంఓ డాక్టర్ ఏవిఆర్ఎస్ తాతారావు,రేడియోగ్రాఫర్ వైవిఎస్వి రాయుడు, తణుకు తహసీల్దార్ డివిఎస్ఎస్ అశోక్ వర్మ, మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్,హాస్పటల్ వివిధ విభాగాల వైద్యులు, తదితరులు ఉన్నారు.

# సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం

**– డీఈఓకు యుటిఎఫ్ ,మాల ఉద్యోగుల సంఘం నాయకులు రాజారావు ఫిర్యాదు**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం ఏలూరు జిల్లా శాఖ తరపున, యుటిఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి, ఎస్సీ మాల ఉపాధ్యాయుడు జొన్నకూటి రాజారావుపై ఎస్ టి యు జిల్లా నాయకత్వం సోషల్ మీడియాలో తప్పుడు, దూషణాత్మక ప్రచారం జరపడం తీవ్రంగా ఖండిస్తున్నామని పలువురు ఉపాధ్యాయులు డీఈవో ఎం వెంకట లక్ష్మమ్మకు వినతి పత్రం అందించారు .సంఘం పేర్కొన్న ప్రకారం, ఎస్ టి యు జిల్లా నాయకులు పిబి విఎన్ఎల్ నారాయణ, కె.ఆర్ పవన్, రాఘవ, ఏ వి వి సత్యనారాయణ, ఏ నాగరాజు, కుసుమాకర్ లు జొన్నకూటి రాజారావు పై కుల ఆధారిత వేధింపులు, నిరాధార ఆరోపణలకు పాల్పడుతున్నారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇవి 1989 ఎస్సీ/ఎస్టీ అత్యాచార నిరోధక చట్టానికి విరుద్ధమని హెచ్చరించారు.ఎలిమెంటరీ స్కూల్ బ్యాంక్ అవకతవకలు బహిర్గతం చేసినందుకు ప్రతీకారంగా,ఎంఈఓ అనుమతి లేకుండా విధులు నిర్వహించిన విషయాన్ని ఫిర్యాదు చేయడం,పాఠశాల సమయాల్లో బోధనేతర పనులపై అభ్యంతరం వంటి కారణాలపై తన పట్ల అకారణంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఈ వేధింపులు ఆగకపోతే రాష్ట్ర, జాతీయ ఎస్సీ కమిషన్ల దృష్టికి తీసుకెళ్తామని మాల ఉద్యోగుల సంఘం నాయకులు హెచ్చరించారు . అలాగే ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద క్రిమినల్ కేసులు వేస్తామని సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బేతాళ సుదర్శనం స్పష్టం చేశారు. డి ఈ ఓ ని కలిసిన వారిలో చాగంటి సంజీవ్ రిటైర్డ్ ఐఆర్ఎస్ ఆఫీసర్, బేతాళ నాగరాజు, టిఎన్డివి ప్రసాద్, జొన్నకూటి రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు,బలిదానాలు మనకు శిరోధార్యం కావాలి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** సమాజ శ్రేయస్సు కోసం మహనీయులు చేసిన త్యాగాలు, బలిదానాలు మనకు శిరోధార్యం కావాలని కన్యాకుమారి వివేకానంద కేంద్రం ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల కన్వీనర్ సిహెచ్ వి సదాశివ పేర్కొన్నారు. గ్రామ వికాస్ ఆధ్వర్యంలో పెనుమంట్ర మండలం మార్టేరు లోని శ్రీ గౌరీ శంకర దేవాంగ కళ్యాణ మండపం నందు అఖండ భారత దివస్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత భారత మాత చిత్రపటానికి పూలమాల సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మానవతా సంస్థ మండల కార్యదర్శి బండి ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం అనేకమంది వీరులు, సాధ్వీమణులు చేసిన పోరాటాలు మరుపురానివని తెలిపారు. ప్రధాన వక్తగా విచ్చేసిన సిహెచ్ వి సదాశివ మాట్లాడుతూ ఒకప్పుడు విశాల భారత భూభాగం మొత్తం హిందుస్థాన్‌గా వ్యవహరించబడేదని,ఒక శ్రేష్ట సంస్కృతికి వారసులుమ ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి విభాగ్ గ్రామ వికాస్ సహ సంయోజక్ చింతాకుల గోపాలకృష్ణ, స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కో కన్వీనర్ సత్తి షణ్ముఖ రాజేష్ రెడ్డి,డా.నంబూరి భాగ్యలక్ష్మి,తమలంపూడి విజయ్ కుమార్ రెడ్డి, సత్తి బాలాజీ రెడ్డి, ద్వారంపూడి వెంకటరెడ్డి, సానబోయిన ఉర్ధన్య,దంపనబోయిన మోహన్ కృష్ణ, కౌరు మురళి, దొడ్డిపట్ల నాగూరు, ఎన్నెటి రవీంద్ర,టి సూర్యనారాయణ రెడ్డి సిహెచ్ ప్రసాద్, గుడిమెట్ల రామ కనకా రెడ్డి, వి శ్రీరామకృష్ణ శర్మ,మానవతా సంస్థ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఓ కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటులోని సిపివో కార్యాలయంలో గురువారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని సిపివో వాసుదేవరావు సిహెచ్. వాసుదేవరావు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి జాతీయ సమైక్యతకు సమగ్రతకు కృషి చేయాలని అన్నారు.మన జాతీయ జెండా ఎంతో విశిష్టత కలిగి ఉందన్నారు. పౌరులు అందరూ తమ ఇంటి వద్ద జాతీయ జెండాను పెట్టడం ద్వారా జాతీయ భావం ఉట్టిపడుతుందన్నారు.దేశ సమగ్రత, జాతీయ సమైక్యతకు త్రివర్ణ పతాకం స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో కలిసి జాతీయ జెండా వద్ద సిపివో,తదితరులు సెల్ఫీ దిగారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంటు డైరెక్టరు శ్రీదేవి,డిప్యూటీ ఎస్వోలు జె.రాజశేఖర్ ,సిహెచ్. కేశవరావు, గంగాధర్, ప్రభాకర్ రావు,డిస్టిక్ విజన్ యాక్షన్ ప్లాన్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లాలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని, అమర వీరుల త్యాగాలను ప్రతీ ఒక్కరికి తెలియజేసి, వారిలో దేశభక్తిని మరింత పెంపొందించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంది. ప్రతీ ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసేలా అవగాహన కల్పించడం, ప్రతీ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా రంగులతో అలంకరించడం చేశారు.ఏలూరులోని జిల్లా కలెక్టరేట్‌ను జాతీయ జెండా రంగులతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఏలూరులోని ప్రజలందరూ విద్యుత్ దీపాల అలంకరణను చూసేందుకు కలెక్టరేట్ కు విచ్చేసి వీక్షిస్తున్నారు.

## అచ్యుతాపురంలో పేకాట స్థావరంపై దాడి

**– అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు**
**: ఎస్ఐ చంద్రశేఖర్**


**కొయ్యలగూడెం, రూరల్ మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో పేకాట, కోడి పందాలు, జూదం, వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మండల పరిధిలో ఉన్న అచ్యుతాపురం గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై ఆయన సిబ్బందితో దాడి నిర్వహించి, వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, వారి వద్ద నుంచి, 8500 నగదు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచునున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# గోడకూలి యువకుడు మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్:** తంగళ్ళమూడి ప్రాంతంలో కొత్త బిల్డింగ్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమానికి టెంట్లు ఏర్పాటు చేసిన సందర్భాంలో గోడకూలి యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన ఏలూరులో గురువారం చోటు చేసుకుంది. మృతుడు స్థానికంగా బాలాజీ టిప్ టాప్ నందు పనిచేస్తున్న కోన సాయి (22) గా గుర్తించారు. టూ టౌన్ సీఐ అశోక్ కుమార్ ఘటన స్థలంలో వివరాలు సేకరించారు.మృతదేహం వద్ద బంధువులు రోధించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన జేసి





**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఏర్పాట్లలో భాగంగా మూడు పెద్ద డయాస్ లు, రెండు చిన్న డయాస్ లు, ఒక గ్యాలరీ,స్టాల్స్, వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను ఏర్పాటు చేశామన్నారు. వేడుకల నిర్వహణ సందర్భంగా ప్రభుత్వ పథకాలు ప్రతిబింబించేలా శకటాలు,స్టాల్స్ ఏర్పాట్లు చేయడం జరుగుచున్నదన్నారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రోటోకాల్ ను అనుసరించి సీటింగు ఏర్పాట్లను, స్టేజీ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాట్లు చేశామన్నారు. విద్యుత్తు సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా జనరేటరు కూడా ఏర్పాటు చెయ్యాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం,ఓఆర్ యస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు, అంబులెన్స్ సేవలు సిద్ధం చేశామన్నారు.

వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేలా సమన్వయంతో పని చేయాలని కోరారు. వేడుకలలో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రేక్షకులు వీక్షించేలా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొననున్న దృష్ట్యా తగిన విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వేడుకలను ఎక్కువ మంది ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు కట్టు దిట్టంగా ఉండాలని అన్నారు.ఏర్పాట్లు పరిశీలన సందర్భంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు వున్నారు.

## మరణించిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం
## ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు,మేజర్‌న్యూస్ :ప్రమాదవశాత్తు మరణించిన టిడిపి కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటామని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పేర్కొన్నారు. గురువారం బడేటి చంటి క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా 3వ డివిజన్ కు సంబంధించిన కార్యకర్త అలిగి కిరణ్ తండ్రి రాము ప్రమాదవశాత్తు జూలై 13 వ తేదీన గాయాల పాలై, 14వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని, టిడిపి 3వ డివిజన్ ఇంచార్జ్ జాలా బాలాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.తక్షణం బడేటి చంటి స్పందించి పార్టీ సభ్యత్వ కార్డును పరిశీలించి టిడిపి రాష్ట్ర కేంద్రం సిబ్బందితో ఫోన్ లో మాట్లాడి తగిన ధ్రువపత్రాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సూచన మేరకు ప్రమాదం జరిగినా,మరణించిన కార్యకర్తల కుటుంబాలను కలుసుకొని వారి కష్టాలలో భాగస్వాములు కావాలన్నదే తమ అభిమతం అన్నారు.రాము కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు.అనంతరం జాలా బాలాజీ నేతృత్వంలో టిడిపి రాష్ట్ర కార్యాలయానికి వెళ్లారు.ఈ కార్యక్రమంలో టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ, టిడిపి సీనియర్ నాయకులు దాలి త్రిమూర్తులు, పొందూరు శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం గెలిచింది

**రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు**



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని, జడ్పిటిసి ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేశారని రాష్ట్ర మత్స్యకార అభివృద్ధికార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు అన్నారు. గురువారం నర్సాపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత 40 ఏళ్లుగా అక్కడ ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేసేందుకు నోచుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలని, స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు జరిపించిందన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిపై పోటీ చేసిన వ్యక్తి ఘోరంగా ఓడిపోయారన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి 6వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికతో నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడారని పెద్దిరాజు అన్నారు. వైసీపీ పార్టీకి ఈ ఓటమితో భవిష్యత్తు లేదనే విషయం అక్కడి ప్రజలు రుజువు చేశారని అన్నారు.

# సంక్షేమం - అభివృద్ధికే ప్రభుత్వం పెద్ద పీట



చింతలపూడి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు 'పారేపల్లి'

**కొయ్యలగూడెం, రూరల్ మేజర్ న్యూస్ :** జడ్పీటీసీ ఉప ఎన్నికలటి ఫలితాలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి నందుకు కొయ్యలగూడెం మండలం బయ్యన్నగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు పారేపల్లి నరేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా పోలవరం మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత పులివెందులలో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం జగన్ కోటకు బీటలు పడడమే అన్నారు. నియంత్రత్వ పాలన నుండి పులివెందుల ప్రజలకు నిజమైన స్వాతంత్రం వచ్చిందని అభిప్రాయపడ్డారు.జగన్ రెడ్డి పరాజయం 2024 నుండి సాధారణ ఎన్నికల్లో మొదలై ఇప్పటికీ కొనసాగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం అందించిన సంక్షేమానికి అభివృద్ధికి ప్రజలు ఆశీర్వదించి జడ్పిటిసి ఉప ఎన్నికల విజయమే అని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పారేపల్లి వీరస్వామి , నాయకులు వేమ శ్రీను, వార్డు సభ్యులు ఆనం సాయి,మల్లిపూడి శంకర్, ఉప్పటి వెంకట్రావు, తొంట దుర్గ ప్రసాద్, కేదాసు సుబ్రమణ్యం, తడి సత్తి పండు, మద్దీపాటి గంగాధర్, పెనుబోయిన బాలు, పారేపల్లి పవన్, టెక్కం సీతారాములు, వారిగేటి బుజ్జి బాబు, అనపర్తి నారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెనుగొండ గాంధీ సెంటర్లో టీడీపీ శ్రేణుల సంబరాలు




**పెనుగొండ,మేజర్‌న్యూస్ :**జగనరెడ్డి ఇలాక పులివెందులలో వైసీపీ అభ్యర్థిపై టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి భార్య లతారెడ్డి జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో 6050 ఓట్లు మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా పెనుగొండలో కూటమి నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మండా ప్రసాద్ మాట్లాడుతూ నాడు జగన్ కనుసన్నల్లో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలై.. ఏకగ్రీవాల పేరుతో ఎన్నికలు కాస్త జగన్ ఎంపికలు అయ్యాయి.నేడు కూటమి ప్రభుత్వం చొరవతో అభ్యర్థులు ధైర్యంగా నామినేషన్ వేసి, ప్రజా స్వామ్య బద్ధమైన ఎన్నికలలో ప్రజలు మంచి తీర్పు ఇచ్చారన్నారు, ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బడేటి బ్రహ్మాజీ,సొసైటీ అధ్యక్షులు నక్కా వేద వ్యాస శాస్త్రీ, కటికి రెడ్డి నానాజీ,రొక్కాల సురేష్,మండా ప్రసాద్,చలుమూరి చంద్ర శేఖర్,జనసేన అధ్యక్షులు సూరిబాబు,కౌరు శ్రీనివాస్,మద్దింశెట్టి వెంకటేష్, సి హెచ్ శ్రీనివాస్, బండారు కృష్ణమూర్తి,చిట్టూరి విన్ను,నవీన్, దత్తు,తుమ్మలపల్లి రవి,బల్ల రాంబాబు,పిల్లి భాను,నితిన్ బాబీ, యానాపు సత్తిబాబు, చవకా వాసు,పులుగోరు రవి,పిల్లి తేజ,బాలం సత్యన్నారాయణ, గ్రంధి ఫణి, వేంద్ర చిన్న రాము, గేద్దాడ చిన్నా,మరియు కూటమి నాయకులు టీడీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చింతపర్రులో కోడిగుడ్డు నిమ్మరస ద్రావణం తయారు



**పాలకొల్లు ,మేజర్‌న్యూస్:** మండలంలోని చింతపర్రు గ్రామంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అరుణ కుమారి ఆధ్వర్యంలో పంట ఎదుగు దలకు ,మరియు సూక్ష్మ ధాతు లోపలకి160 లీటర్ల కోడిగుడ్డు నిమ్మరస ద్రావణం తయారుచేయడం జరిగింది. కోడిగుడ్లలో ఉండే క్యాల్షియం, మల్టీ విటమిన్స్,అన్ని రకాల పోషకాలు, నిమ్మరసంలో ఉండే విటమిన్. సి. ఈ ద్రావణం ప్రత్యేకతను పెంచుతుంది.ఈ ద్రావణం పంటపై పిచికారి చేస్తే, పంట , ఎదుగుదల మెరుగుపడుతుంది , సూక్ష్మ ధాతు లోపాలను సరి చేయడంలో సహాయపడుతుంది. ద్రావణం తయారీకి 15 రోజుల తర్వాత పావు కేజీ బెల్లం జోడించి, సాయంత్రం సమయంలో ఎకరానికి 250 ఎం ఎల్ ద్రావణం పంటపై పిచికారి చేయవలసి ఉంటుంది.డివిజనల్ ఇంచార్జ్, అప్పారావు ,ఎం.ఎం.టి.ఎల్ మురళి మాట్లాడుతూ, "రైతులు తక్కువ ఖర్చుతో ఈ కోడిగుడ్డు నిమ్మరస ద్రావణాన్ని తయారుచేసుకుని, ప్రకృతి వ్యవసాయ పద్ధతిని అనుసరించి, తమ పంటలకు నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు," అని సూచించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు,

## కాకినాడ జిల్లా వైసీపీ ఇన్చార్జిగా కర్ర జయ సరిత



**పాలకొల్లు, మేజర్‌న్యూస్ :** మాజీముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా ఇంఛార్జి గా స్టేట్ మహిళా విభాగం తరుపున కర్ర జయ సరిత ను నియమించినట్లు ఆమె తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ఎమ్మెల్సీ, స్టేట్ మహిళా అధ్యక్షురాలు వరుది కల్యాణి కి,ఉభయ గోదావరి జిల్లాల కో - ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణకి, పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణ రాజుకి, జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు ,పాలకొల్లు నియోజక వర్గ ఇంఛార్జి గుడాల హరి గోపాల రావుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు ఎంపీ పుట్టా మహేష్, ఎమ్మెల్యే 'చిర్రి' సుడిగాలి పర్యటన





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:**పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌తో కలిసి నియోజకవర్గంలోని టీ.నర్సాపురం మండలం,జీలుగుమిల్లి మండలాలలో శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలతో సుడిగాలి పర్యటన చేయనున్నారు. గురువారం ప్రకటనలో పర్యటన వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం 10గంటలకు టి. నర్సాపురం మండలం బొర్రంపాలెం గ్రామంలోని ప్రభుత్వ జడ్పీ హై స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా వందనం చేస్తారు. 11 గంటలకు వీరభద్రవరం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ విగ్రహ ఆవిష్కరణ వీరభద్రవరం వెలగపాడులో ఉపాధి హామీ నిధులు రూ 35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్ ప్రారంభిస్తారు. 2.30కి తిరుమలాదేవిపేట గ్రామంలో నూతన బోర్‌వెల్ ప్రారంభోత్సవం, నూతన రామాలయం నిర్మాణ శాంక్షన్ ఆర్డర్‌ను స్థానికులకు అందిస్తారు. 3 గంటలకు జగ్గవరం గ్రామంలో పొట్టి శ్రీ రాములు విగ్రహావిష్కరణ. ఇటీవల పార్టీకి చెందిన నాయకుల కుటుంబాలలోని కొందరు మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శిస్తారు. 4 గంటలకు గుడ్లవల్లి గ్రామాలలో స్థానిక నాయకుల నివాస సందర్శనలో పాల్గొంటారు. 5 గంటలకు అప్పలరాజుగూడెం గ్రామంలో స్మశాన వాటికకు ప్రారంభోత్సవం చేస్తారు. 5.30 కు జంగారెడ్డిగూడెం బస్సు డిపో దగ్గర శ్రీ శక్తి ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు జీలుగుమిల్లి మండలంలోని జీలుగుమిల్లి నుండి మక్కినవారిగూడెం వరకు మూడు కోట్లతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నివాసంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ డిన్నర్ లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని కోరారు.

# ఆటో డ్రైవర్ల ఆందోళన



**పెనుమంట్ర , మేజర్ న్యూస్ :** పెనుమంట్ర సి.ఐ.టి.యు.మండల కమిటీ ఆధ్వర్యంలో పెనుమంట్ర మండలం ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ చెరువు నుండి పెనుమంట్ర వరకు ర్యాలీగా బయలుదేరి పెనుమంట్ర మండల తాహసిల్దార్‌కు వినతి పత్రం అందజే యడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. సంతోషకరమైన విషయం అయినప్పటికీ. ఆటో డ్రైవర్ల జీవనోపాధి పై తీవ్ర ప్రభావం చూపుతుందని సి.ఐ.టి.యు, ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఆటో డ్రైవర్‌కు జీవనొపాది కల్పించాలని అలాగే సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేయాలని మా కుటుంబాలను ఆదుకోవాలని మా పిల్లల భవిష్యత్తు కూ డా మా మీద ఆధారపడి ఉన్నందున అధికారుల ద్వారా ప్రభుత్వానికి విన్నవించు కుంటున్నాం ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు.మండల కార్యదర్శి కోడిశ్రీనివాస్ ప్రసాద్. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కుసపుడీ సుబ్బరాజు మాట్లాడారు ఆటో యూని యన్ నాయకులు. కేతా శ్రీను. బొంతురామకృష్ణ. టి.నాగిరెడ్డి. పిటర్. గంటి వెంకన్న. తేతలి కృష్ణ రెడ్డి. చల్లబోయిన సత్యనారాయణ. మాదాసు ఆంజనేయులు కార్మికుల పాల్గొన్నారు.

## బ్రెయిన్ ఆపరేషన్‌కు రూ.1 లక్ష 3 వేల 608 సీఎంఆర్ఎఫ్

చెక్ అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** బంగారుగూడెం గ్రామానికి చెందిన బొట్ట రాము కుమారుడు బొట్ట శ్రీనుబాబుకి బ్రెయిన్ ఆపరేషన్ నిమిత్తం శాసనసభ్యులను ఆశ్రయించారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి వారి సహాయనిధి నుండి రూ.1,03, 608 లు రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పుల్ల బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన వెంకట రామయ్య, అడబాల మురళి, అడ్డగర్ల సూరి, సూర్పన శ్రీను, బయనపాలెం ముఖేష్ మట్టా రామకృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సద్భావన మెడ్ వెట్ సర్జికల్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి





**సిహెచ్ హేమంత్ కుమార్ నూతన వ్యాపారం శుభారంభం**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** సద్భావన మెడికల్ అండ్ ఫాన్సీ ద్వారా దశాబ్దాలుగా ఏలూరు ప్రజల నమ్మకాన్ని చూరగొన్న అధినేత సిహెచ్ హేమంత్ కుమార్ మరో నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) స్థానిక ఎన్ ఆర్ పేట కోర్టు సెంటర్లో నూతనంగా నెలకొల్పిన సద్భావన మెడ్ వెట్ సర్జికల్స్ ను గురువారం ఉదయం ప్రారంభించారు.ఈకార్యక్రమంలో నగరంలోని వ్యాపారవేత్తలు, డాక్టర్లు, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ ఖాతాదారుల అభిమానాన్ని నమ్మకాన్ని పొందడం అంత సులువైన విషయం కాదని, ఈ విషయంలో సిహెచ్ హేమంత్ కుమార్ ను పలువురు వ్యాపారస్తులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. డబ్బే ప్రధానంగా ఆయన ఎప్పుడూ భావించలేదన్నారు. షాపు అధినేత సిహెచ్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఖాతాదారులు ఇచ్చిన ప్రోత్సాహమే తాను మరో వ్యాపారాన్ని ప్రారంభించడానికి దోహదపడిందన్నారు. ఇదే షాపులో పెట్ కార్నర్, కిడ్డీ కార్నర్, సర్జికల్స్ వంటి అన్ని సరుకులు, వస్తువులు, పరికరాలు దొరుకుతాయని తెలిపారు. అన్నీ కలిపి ఒకే షాపులో దొరకడం ఏలూరులో ఇదే ప్రథమం అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా తిరుపతి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ వి వి హరికృష్ణ, శనివారపు పేట వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ జ్యోతి స్వరూప, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గుండపనేని రవీంద్రనాథ్, ప్రముఖ ప్రసూతి, గర్భకోశ వ్యాధి నిపుణురాలు డాక్టర్ రోషిణి గుండపనేని, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ బి సందీప్ శుభాకాంక్షలు తెలిపారు. షాపు అధినేత సిహెచ్ హేమంత్ కుమార్ దంపతులు షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులకు స్వాగతం పలికారు. ముఖ్య అతిథులకు, ప్రత్యేక అతిథులకు శాలువా కప్పి సత్కరించారు.

# ప్రజలకు ఎంపీ మహేష్ కుమార్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



**ఢిల్లీ/ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈరోజు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం. ఈ స్వాతంత్ర్యం కోసం ఆనాడు కోట్లాది మంది ప్రజలు కుల, మత వర్గలు తేడా లేకుండా భారతీయులుగా మాత్రమే నిలిచిపోరాడారని ఎంపి పుట్టా మహేష్ కుమార్ అన్నారు. దేశ ప్రజలకు ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారి స్ఫూర్తితో మనం దేశం కోసం,రాష్ట్రం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం. నూతన లక్ష్యాలను నిర్దేశించు కుంటూ అభివృద్ధి పథంలో దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్న ప్రభుత్వాలు ఇప్పుడు మనకు ఉన్నాయని ఈ పునర్నిర్మాణ కార్యక్ర మంలో అందరం భాగస్వాములయ్యి పనిచేద్దామని అన్నారు.అలాగే మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న మరోవరం స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం శుక్రవారం ప్రారంభం అవుతుందని ఎంపి పుట్టా మహేష్ తెలిపారు.

# నీటి నిర్వహణకు పటిష్టమైన చర్యలు

**- విసితో సిఎం చంద్రబాబుతో జిల్లా కలెక్టర్**




**ఏలూరు,మేజర్ న్యూస్:** జిలాల్లో నీటి నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి తెలియజేసారు. నీటి నిర్వహణ, భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణ, తదితర అంశాలపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, సాగునీటి సంఘాల, ప్రాజెక్ట్ సంఘాల ప్రతినిధులు, జలవనరుల శాఖ అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నీటి నిర్వహణలో మన రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నదని, నీటి సంరక్షణలో ఉత్తమమైన మొదటి 10 జిల్లాలలో ఆంధ్రప్రదేశలోని 6 జిల్లాలు ఉన్నాయని,ఇది నీటి సంరక్షణకు మనం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు.కాలువలు, చెరువులలో పూడికతీత, బలహీనంగా ఉన్న కాలువల,చెరువుల గట్లను పటిష్ఠపరచడం,అన్ని చెరువులు, రిజర్వాయర్లలో పూర్తి స్థాయిలో నీటి నిల్వలు చేయడం, తదితర చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా ఏలూరు జిల్లాలో నీటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు గురించి ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేస్తూ జిల్లాలో భూగర్భ జలాల స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అదేవిధంగా నీటి సంరక్షణ చర్యలలో భాగంగా ఫామ్ పాండ్స్ నిర్మిస్తున్నామని, చెరువులు, రిజర్వాయర్లలో పూర్థిస్థాయిలో నీరు నిల్వలకు చర్యలు తీసుకున్నామన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాల్వ, పట్టిసీమ, తాడిపూడి ఎత్తిపోతల పథకాల ద్వారా నీటి నిర్వహణ చేయాలనీ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు అనువైన పరిస్థితులు ఉన్నందున, ఉద్యానవన పంటలను ప్రోత్సహించాలని కలెక్టర్‌కు సూచించారు.

ఎర్రకాల్వ ప్రాజెక్ట్ సాగునీటి కమిటీ ఛైర్మన్ వి.ఏ.నాగవెంకట రమణ మాట్లాడుతూ ఎర్రకాల్వ ప్రాజెక్ట్ కుడి,ఎడమ కాల్వల నిర్మాణ పనులు పూర్తిచేసినట్లైతే మెట్ట ప్రాంతంలో భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని, ఎర్రకాల్వ ప్రాజెక్ట్ కుడి,ఎడమ కాల్వల నిర్మాణ పనులు పూర్తిచేసి మెట్ట ప్రాంత భూములకు సాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జల వనరుల శాఖ ఎస్ఈ దేవప్రకాష్, జిల్లాలోని సాగునీటి సంఘాల ప్రతినిధులు,ప్రభృతులు పాల్గొన్నారు.